
ధర్మపురి: ముగ్గులు వేస్తున్న మహిళలు


రాయికల్: నోములు ఇచ్చి పుచ్చుకుంటున్న మహిళలు


ఇబ్రహీంపట్నం: బహుమతులు అందజేస్తున్న మహేందర్‌రావు


కొడిమ్యాల: చిర్రగోనె ఆడుతున్న ఎమ్మెల్యే రవిశంకర్



అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

జిల్లా ప్రజలు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు, యువతులు ఇళ్ల ముందు ముగ్గులు వేస్తూ సందడి చేశారు. యువకులు గాలిపటాలు ఎగురవేస్తూ సంబరాలు జరుపుకున్నారు. మహిళలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఒక రికొకరు నోములు ఇచ్చిపుచ్చుకున్నారు. పెగడపల్లిలోని శివాలయంలో ఆర్‌ఆర్‌టీం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. . కొడిమ్యాల మండలం తిర్మలాపూర్‌లో చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ సంబరాల్లో పాల్గొన్నారు. తన బాల్య స్మృతులను గుర్తు చేసుకుని పతంగులు ఎగురవేసి చిర్రగోనే ఆట ఆడారు. ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తిలో సాయి టింబర్ డిపో యజమాని కొంపెల్లి మహేందర్ రావు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి బహుమతులు అందజేశారు. సారంగాపూర్ మండలం లచ్చక్కపేటలో టగ్ ఆఫ్ వార్ నిర్వహించగా గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్

క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

కొడిమ్యాల: కొడిమ్యాల మండలం బూరుగుపల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో ప్రజాస్వామ్య యువ న్యాయవాదుల సంఘం క్యాలెండర్‌ను చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలందరూ చట్టాలకు లోబడి తమ కర్తవ్యాలను నెరవేర్చుకోవాలన్నారు. యువ న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది గుడికందుల మహేష్, న్యాయవాదులు బిరుదుల లక్ష్మణ్, అల్లె పురుషోత్తం, ఎండీ అక్బర్, రమేష్ పాల్గొన్నారు.

త్యాగం ఫౌండేషన్ పోస్టర్..


పోస్టర్ ఆవిష్కరిస్తున్న సభ్యులు

రాయికల్: మండలంలో నూతనంగా ఏర్పడిన త్యాగం ఫౌండేషన్ పోస్టర్‌ను సోమవారం ప్రభుత్వాస్పత్రి ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిరుపేదలను ఆదుకోవడం, ఆపదలో ఉన్న రోగులకు సేవలందించడమే తమ సంస్థ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా యూత్ నాయకులు ఎలిగేటి అనిల్‌కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు ప్రసాద్, సభ్యులు అందె రంజిత్, మోసారపు సంతోష్, కట్కం లవకుమార్, సాయికృష్ణ, అఫ్రజ్, అక్రత్, రాము, నరేందర్, శివ పాల్గొన్నారు.

ఆధార్ అప్‌డేట్ చేయించుకోవాలి


ఆధార్ అప్‌డేట్ పై ప్రచారం

కోరుట్ల రూరల్: మండలంలోని కల్లూరు గ్రామంలో సోమవారం ఆధార్ కార్డు అప్‌డేషన్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధార్ కార్డు ఉపయోగాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ వనతడుపుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం


రాజిరెడ్డి

జగిత్యాలజోన్: జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ రాజీవ్ రైతు సంఘం అధ్యక్షుడిగా ఎడ్మల రాజిరెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా పొలాస తిరుపతి రెడ్డి, కార్యదర్శిగా తీపిరెడ్డి సురేశ్, కోశాధికారి ఎలేటి మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులు గా ఎడ్మల రవీందర్‌రెడ్డి, పడిగెల రెడ్డి, తీపిరెడ్డి లక్ష్మారెడ్డి, పన్నాల రఘు, ఎడ్మల రఘుపతి, వాకిటి గంగారెడ్డి, గడ్డం రాజిరెడ్డి ఎన్నికయ్యారు.

కొండగట్టు ఆలయ సమస్యలపై వినతి


వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కొండగట్టు: కొండగట్టు ఆలయ సమస్యలు, అవినీతిపై సోమవారం యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలయ సూపరింటెండెంట్ సునీల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆలయ ఆదాయాన్ని అధికారులు ఇష్టానుసారంగా ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. కొడిమ్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల అజయ్‌గౌడ్, చొప్పదండి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చీకోటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లిలో సైనిక దినోత్సవం


నివాళి అర్పిస్తున్న గ్రామస్తులు

మల్లాపూర్: మండలంలోని వేంపల్లిలో ఆదివారం రాత్రి ప్రజాప్రతినిధులు, యువకులు, చిన్నారులు భారత సైనిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమర సైనికులకు నివాళి అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ, మన జీవితంలో వెలుగులు నింపుతున్న సైనికులు వారి కుటుంబాలకు దూరంగా ఉండి దేశానికి విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. అనంతరం గ్రామ కూడళ్ల వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ బిట్ల సరోజన, ఎంపీటీసీ గుగ్లావత్ భూమి, ఉపసర్పంచ్ వెల్మల రాజనర్సయ్య, బిట్ల నరేష్, రాజేందర్ పాల్గొన్నారు.

నేత్ర పర్వం.. స్వామివారి ఏకాంత సేవ


హాజరైన భక్తజనం


వెంకన్నస్వామికి ఏకాంతసేవ పూజ

కోరుట్లటౌన్: పురాతన శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీఅష్టలక్ష్మీ ఆలయాల్లో ఆదివారం రాత్రి ధనుర్మాస ఉత్సవాల ముగింపు వేడుకలు నిర్వహించారు. ప్రత్యేకంగా పూలతో అలంకరించిన ఊయలలో వెంకన్నస్వామికి ఏకాంతసేవ పూజ నేత్రపర్వంగా జరిగింది. ఆలయ అధికారి విక్రమ్, సహాయకులు నర్సయ్య, ప్రధాన పూజారి బీర్నంది నరసింహాచారి, శ్రీనివాసాచారి, ఆండాళ్ గోష్ఠి బృందం సభ్యులు, శ్రీవేంకటేశ్వర భజన మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

- కలెక్టర్ రవి


ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ రవి

జగిత్యాల: ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ రవి అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాలనుంచి అనేక మంది రావడం జరుగుతుందని, శాఖల వారీగా ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మంద మకరంద్, ఆర్డీవోలు మాధురి, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్


బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

రాయికల్: క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని భూపతిపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో యువకుల్లో స్నేహ సంబంధాలు పెంపొందుతాయన్నారు. అనంతరం సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి, సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ మహేశ్వర్‌రావు, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తలారి రాజేశ్ పాల్గొన్నారు.

అధికారి తీరుతో కంటతడి పెట్టిన వీఆర్‌ఏ


బాధితుడు విద్యాసాగర్

ధర్మపురి: ఓ అధికారి నిర్వాకంతో వీఆర్‌ఏ కంటతడి పెట్టాడు. జీతం ఇవ్వకపోవడంతో పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడుతానని సోమవారం వీఆర్‌ఏ రోదించిన తీరు సోషల్ మీడియాలో వైరలైంది. బాధితుడి వివరాలు.. మండలంలోని దోనూర్ గ్రామంలో విద్యాసాగర్ వీఆర్‌ఏగా విధులు నిర్వహిస్తున్నాడు. ధర్మపురి తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రభుత్వం నుంచి రావల్సిన నెల జీతాలకు సంబంధించిన అందరు వీఆర్‌ఏల బిల్లులను పంపించారు. కానీ విద్యాసాగర్ జీతం బిల్లు పంపించలేదు. దీంతో డిప్యూటీ తహసీల్దార్‌ను బతిమిలాడినా ఫలితం లేకుండా పోయింది. సోమవారం తన బాధను సోషల్ మీడియాలో తెలుపుతూ కన్నీటిపర్యంతమయ్యాడు. డిప్యూటీ తహసీల్దార్ తనపై కక్షకట్టి బిల్లు పంపించలేదని ఆరోపించాడు. ఈ విషయంపై డీటీ గణేశ్‌ను వివరణ కోరగా, టెక్నికల్ సమస్యతో ఒక నెల జీతం ఆగిందని, ప్రతినెలా చెల్లిస్తున్నామని, కావాలనే తమపై వీఆర్‌ఏ ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు. వీఆర్‌ఏకు జీతం రాకపోవడంతో సోమవారం తహసీల్దార్ వెంకటేశ్ రూ.12,000 నగదు అందజేశారు.

వైభవంగా పంచ కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

జగిత్యాల: ధనుర్మాసోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో పంచకల్యాణం వైభవంగా జరిగింది. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధన్వంతరి ఆలయంలో సైతం మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అధ్యక్షుడు శంకర్, రాజన్న, రాజేందర్, ధనుంజయ్, తౌటు రాంచంద్రం, అరుణ పాల్గొన్నారు.

కంటి వెలుగు పథకంపై అవగాహన

మల్లాపూర్: అంధత్వ రహిత రాష్ట్రంగా మార్చడం కోసమే ప్రభుత్వం రెండో విడత కంటివెలుగు పథకాన్ని అమలు చేయనుందని ఎంపీపీ కాటిపెల్లి సరోజన అన్నారు. సోమవారం మండలంలోని గుండంపల్లి, వాల్గొండ గ్రామాల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. రెండో విడత కంటివెలుగు పథకంలో భాగంగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఈ నెల 18న గుండంపల్లి, వాల్గొండ గ్రామాల్లో మండల ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ వైద్యబృందం ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ మెడికల్ అధికారి వాహిని, కంటివెలుగు ప్రత్యేక వైద్యాధికారులు నాగార్జున, రాహుల్‌శర్మ, సర్పంచులు దనరేకుల మల్లు, దండిక గంగు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత వంశీ టీం



రాయికల్: పట్టణంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీ పోటీలు సోమవారం ముగిశాయి. వంశీ టీం విన్నర్‌గా, సాయినాథ్ టీం రన్నర్‌గా నిలిచాయి. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మదన్‌మోహన్ బహుమతులు అందజేశారు. నాయకులు కొడిమ్యాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు ఏర్పాటు

మల్లాపూర్: మండలంలోని మొగిలిపేటలో ప్రధాన కూడలి వద్ద సోమవారం హైమాస్ట్ సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేశారు. సర్పంచ్ వనతడుపుల నాగరాజు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ నిధులతో సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేశామన్నారు.

కరాటేతో ఆత్మస్థైర్యం

రాయికల్: విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు కరాటే దోహదపడుతుందని ఎస్సై కిరణ్‌కుమార్ అన్నారు. రాయికల్‌లోని కుంగ్‌ఫూ మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు సోమవారం పట్టణంలోని గాంధీచౌక్, శివాజీచౌక్, పాతబస్టాండ్‌లో ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో మాస్టర్స్ కానుక ప్రభాకర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

సాంస్కృతిక రంగాల్లో అగ్రగామిగా నిలపాలి

- అదనపు కలెక్టర్ మకరంద్


పోస్టర్ ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ మకరంద్ తదితరులు

జగిత్యాల: జిల్లాను సాంస్కృతిక రంగాల్లో అగ్రగామిగా నిలపాలని అదనపు కలెక్టర్ మకరంద్ అన్నారు. హైదరాబాద్‌లోని పొట్టిశ్రీరాములు యూనివర్సిటీలో జరిగే యువజన ఉత్సవాలకు సంబంధించిన గోడప్రతులను సోమవారం ఆవిష్కరించారు. ముందుముందు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని, పూర్తి సహకారం అందిస్తామన్నారు. జిల్లా అధ్యక్షుడు చోళేశ్వర్‌చారి, రవళి, రాజమౌళి,వేణు, ప్రకాశ్ పాల్గొన్నారు.

కంటి వెలుగు కేంద్రాలు పరిశీలన

కోరుట్లరూరల్/జగిత్యాలరూరల్/కథలాపూర్: కోరుట్ల పట్టణంతో పాటు మండలంలో కంటి వెలుగు కేంద్రాలను అదనపు కలెక్టర్ మకరంద్ సోమవారం సాయంత్రం పరిశీలించారు. పట్టణంలోని బస్తీ దవాఖాన, మండలంలోని సంగెం కంటి వెలుగు కేంద్రాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. డీపీఓ శంకర్, ఎంపీడీఓ నీరజ పాల్గొన్నారు. అలాగే జగిత్యాల రూరల్ మండలం వంజరిపల్లిలో కేంద్రాన్ని సందర్శించారు. డీఎంహెచ్‌వో శ్రీధర్, వైద్యాధికారి జైపాల్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి రమేశ్, ఎంపీడీవో రాజేశ్వరి పాల్గొన్నారు. కథలాపూర్ మండలం తక్కళ్లపెల్లిలో కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. రోజుకు కనీసం 100 మందికి కంటి పరీక్షలు చేయాలని సూచించారు.

జాబ్‌కార్డు- ఆధార్ అనుసంధానం తప్పనిసరి


ఆధార్ అనుసంధాన ప్రక్రియను పరిశీలిస్తున్న పీడీ

సారంగాపూర్: ప్రతీ జాబ్‌కార్డును ఆధార్‌తో అనుసంధానం చేయాలని డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం సారంగాపూర్ మండలపరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆధార్ అనుసంధానం ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యాదర్శులు, ఉపాధి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆయన వెంట ఏపీవో వినోద్‌రెడ్డి, టీఏ శ్రీలత, కంప్యూటర్ ఆపరేటర్ కోటిరెడ్డి తదితరులు ఉన్నారు.

సహకార సంఘాల బలోపేతానికి చేయూతనివ్వాలి

మల్లాపూర్: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి చేయూతనివ్వాలని సిరిపూర్ ప్యాక్స్ చైర్మన్ బద్దం అంజిరెడ్డి అన్నారు. సోమవారం సిరిపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో రైతులతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సహకార సంఘాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంఘాల భవనాలు శిథిలావస్థకు చేరాయని, ప్రభుత్వం నిధులు మంజూరు చేసి నూతన భవనాల నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్యాక్స్ వైస్‌చైర్మన్ సుధాకర్‌రెడ్డి, డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నృసింహుని సేవలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు


ఆలయంలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు తదితరులు

ధర్మపురి: ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహుడిని సోమవారం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట విద్యాసాగర్‌రావు దర్శించుకున్నారు. ముందుగా ఆలయం పక్షాన సంప్రదాయ రీతిలో మేళతాళాలతో స్వాగతం పలికారు. ఈవో శ్రీనివాస్ స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు శేఖర్, ఆకుల రాజేశ్, రేనవేషన్ కమిటీ చైర్మన్ రామన్న, సభ్యులు, తదితరులున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని స్టడీసర్కిల్‌లో మూడు నెలలు గ్రూప్- 2,3,4 ఉద్యోగాలకు సంబంధించి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ నిర్వహించడం జరుగుతుందని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి తెలిపారు. జిల్లాకు చెందిన షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 31 వరకు WWW. TSSTUDYCIRCLE. CO. IN వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలన్నారు. అభ్యర్థులు ఏదైనా కోర్సులో డిగ్రీ పూర్తిచేసి ఉండాలన్నారు. మొత్తం 100 సీట్లలో 33 శాతం మహిళలు, ఐదు శాతం దివ్యాంగులకు కేటాయించడం జరుగుతుందన్నారు. వివరాలకు 99592 64770 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

సమాచారం..

నేడు కాంగ్రెస్ నాయకుల సమావేశం

రాయికల్: పట్టణంలోని వర్తక సంఘ భవనంలో మంగళవారం ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేశ్ తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని, 12 వార్డుల్లో కమిటీలు వేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

18న ఎక్సైజ్ ఆధ్వర్యంలో వాహనాల వేలం

జగిత్యాలక్రైం: కరీంనగర్ డివిజన్ ఎక్సైజ్ డెప్యూటీ కమిషన్ ఆదేశాల మేరకు జగిత్యాల స్టేషన్ పరిధిలోని వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలను వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 18న ఉదయం 11 గంటలకు జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహిస్తామని, ఆసక్తి గలవారు పాల్గొనాలని కోరారు.

19న నాగాలయంలో బహిరంగ వేలం

రాయికల్: మండలంలోని కొత్తపేట గ్రామంలో రాజరాజేశ్వర నాగాలయంలో ఈనెల 19న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి విక్రమ్, అర్చకుడు రాజేశ్వరశర్మ తెలిపారు. కొబ్బరికాయలు, పూజాసామగ్రి, తలనీలాలు, పులిహోర, బెల్లం అమ్మకాల కోసం వేలం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

విహారయాత్రలో బుగ్గారం ఉన్నత పాఠశాల విద్యార్థులు


రామప్ప ఆలయం వద్ద విద్యార్థులు, ఉపాధ్యాయులు

బుగ్గారం: సంక్రాంతి సెలవుల్లో బుగ్గారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజ్ఞాన విహారయాత్రకు వెళ్లారు. రామప్ప ఆలయంతో పాటు లక్నవరం, కాళేశ్వరంలోని పలు ప్రదేశాల్లో పర్యటించారు. వారి వెంట హెచ్‌ఎం బాలాగంగాధర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు పదోన్నతి


జ్యోతిలక్ష్మి

జగిత్యాల: ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో జువాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఎర్రం జ్యోతిలక్ష్మిని అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి కల్పిస్తూ కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు అభినందించారు.

కంటివెలుగు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలి

మెట్‌పల్లి: కంటి వెలుగు కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆర్డీఓ వినోద్‌కుమార్ సూచించారు. మండలంలోని బండలింగాపూర్‌లో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులను కల్పించాలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ భీమేశ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సోమేశ్వర కొండపై భక్తుల సందడి

మల్లాపూర్: మండల కేంద్రంలోని సోమేశ్వర కొండపై సోమవారం భక్తుల సందడి నెలకొంది. శ్రీకనక సోమేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రధానార్చకుడు బలబ్యపెల్లి ప్రభాకర్‌శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లాపూర్‌కు చెందిన సారుగు దేవయ్య–లక్ష్మీ దంపతులు అందించిన విరాళంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ సంగ రాజన్న తెలిపారు. నాయకులు రమేష్, రాజేష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

మేడిపెల్లి: మండల కేంద్రంలోని పీఎస్‌ఆర్ గార్డెన్‌లో ఆదివారం పోరుమల్ల గ్రామానికి చెందిన 2001–02 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. సురేందర్, నాగరాజు, శ్రీనివాస్, సుధాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.